విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 09, ఏప్రిల్ 2023

ఇంజనీర్ అకాల మృతి బాధాకరం

విశాలాంధ్ర-రాప్తాడు: అనంతపురం రూరల్ మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన యువ ఇంజనీర్ చింతపంటి మంజిత్ కుమార్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. బెంగళూరు నుంచి బైక్ లో వస్తున్న మంజీత్ కుమార్ రెడ్డి శుక్రవారం రాత్రి కనగానపల్లి మండలం దాదులూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే శనివారం ఉదయం అనంతపురం సర్వజన ఆసుపత్రికి మార్చురీ లో భౌతికకాయాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట అనంతపురం రూరల్ మండల కన్వీనర్ డి.గోవిందరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, నరేష్ కుమార్ రెడ్డి ఉన్నారు.

వైభవంగా రథోత్సవం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని కోలగనహళ్లి గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సాయంత్రం ఆంజనేయ స్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామి వారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, ఆకు పూజ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదవతి హగరి నుండి జలాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామివారికి జలాభిషేకం చేశారు. అనంతరం వందలాది మంది భక్తుల నడుమ స్వామివారి రథోత్సవం ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలన

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణ శివారులోని లత్తవరం రోడ్డులో జరుగుతున్న సైడ్ వాల్, డ్రైనేజి పనులను శనివారం వైఎస్ఆర్సిపి పార్టీ ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి కృషితో నిర్మిస్తున్న ఈ పనులు పూర్తి అవుతే సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు భగవాన్ రిక్రియేషన్ క్లబ్ సమీపం నుంచి సమ్మన కుంట వరకు డ్రైనేజి, సైడ్ వాల్ నిర్మాణపు పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత, ఎంపీపీ చంద్రమ్మ, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, పిఏసీఎస్ చైర్మన్ షేక్షావలి,డైరెక్టర్ బ్యాళ్ల ప్రసాద్, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, పార్టీ పంచాయతీ రాజ్ అధ్యక్షుడు బసవరాజు, నాయకులు ఓబన్న, పచ్చి రవి, వేమన్న వడ్ల సలీం, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని రాయలచెరువు గ్రామంలో ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో మారినిల్ల యేసయ్య కుమారుడు మారినిల్ల ప్రశాంత్ పుట్టినరోజు సందర్భంగా శనివారం అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు . ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ప్రశాంత్ ను దీవించారు.

గడ్డి వామి దగ్ధం

విశాలాంధ్ర-కణేకల్లు: మండలం పరిధిలోని మాల్యం గ్రామములో అగ్నికి ఆహుతి అయినా గడ్డివాము అపార నష్టం లబోదిబో మంటున్న రైతు చంద్రశేఖర్ గౌడ్ తన పొలంలో ఆ రైతు కుటుంబం కష్టించి తన పొలంలో నుంచి పశువుల కోసం తెచ్చుకున్న గడ్డిని తన ఇంటి సమీపం నందు గల దొడ్డిలో వేసుకున్న యాభై వేల రూపాయలు విలువ చేసే నాలుగు ట్రాక్టర్ల గడ్డి వామును ప్రమాద శాత్తు గుర్తుతెలియని వ్యక్తులు గడ్డివాముకు నిప్పంటించారు. అపార నష్టంమె తెలియజేశాడు. మంటలు ఆర్పడానికి ఎంత ప్రయత్నించినా అదుపు చేయలేకపోయినాము. అగ్నిమాపక సిబ్బంది కి సమాచారం అందించగా అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేయడం జరిగింది. అని స్థానికులు తెలియజేయడం జరిగింది. ఈ సంఘటనను రైతు తన బాధను వ్యక్తపరిచాడు. ఈ సంఘటన మా కుటుంబాన్ని కలసివేసిందని తెలియజేశాడు. సంబంధించిన అధికారులు స్పందించి ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సందర్భంగా రైతు ఈ సమయంలో ఇలా జరగడం దురదృష్టమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: మునిసిపాలిటీ డంప్ యార్డులో మంటలు చెలరేగి అదుపులోకి రాకపోవడంతో ఈ విషయంను ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే స్పందించి కళ్యాణదుర్గం, ఊరవకొండ, మరియు పక్క రాష్ట్రమైన కర్ణాటక లోని మొలకాల్మూరు మరియు బళ్లారి నగరాల నుంచి ఫైర్ ఇంజిన్ లను తెప్పించి తనే స్వయంగా పర్యవేక్షించి మంటలను ఆర్పించారు. ఈ కర్యాక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

యువ రైతు కుటుంబానికి సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: నియోజకవర్గం వజ్రకరూరు మండలం గంజిగుంట గ్రామానికి చెందిన యువ రైతు అమృత్ సాగర్ అమృత వాణి దంపతులు ఆదర్శవంతమైన వ్యవసాయ విధానాన్న కొనసాగిస్తున్నందుకు జై కిసాన్ ఫౌండేషన్ అధ్యక్షులు నాగమల్లి ఓబులేసు ఆధ్వర్యంలో శనివారం రైతు పొలంలోనే దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగమల్లి ఓబులేసు మాట్లాడుతూ తనకున్న 10 ఎకరాల భూమిలోనే బొప్పాయి, దానిమ్మ, చెరుకు, అల్లనేరేడు,అనప, మిరప, వేరుసెనగ తదితర కూరగాయల సాగు చేస్తూ,అధిక దిగుబడులను సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అమృత సాగర్ అమృతవాణి దంపతులు తనకున్న పది ఎకరాల పొలంలో అన్ని పంటలు వేసుకోగా మిగిలిన ఒకటిన్నర ఎకరం పొలంలో కిందటి సంవత్సరం సెప్టెంబర్ మాసంలో డబ్బి రకపు మిరప నారు నాటారు, ఇప్పుడు మిరపకాయలు కోస్తున్నారు,దాదాపుగా 18 నుంచి 20 కింటాల్లా మిరప దిగుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా యువ రైతు దంపతుల మాట్లాడుతూ మిరప నారు నాటినప్పటి నుంచి పంట కోత వరకు నిత్యం ప్రతి వారము జై కిసాన్ ఫౌండేషన్ బృందము పొలంలో పంట సందర్శన,పరిశీలన,పరిష్కార మార్గాలు తెలియజేస్తూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు వచ్చేలా మాకు సూచనలను సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే నీటి, పోషక యాజమాన్య పద్ధతులను,పురుగులు నల్లి, తెగుళ్లు నివారణ చర్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ, అవసరం మేరకే రసాయన ఎరువులు, రసాయన పిచికారి మందులను తెలియజేస్తూ, పిచికారి చేయిస్తూ సేంద్రియ మరియు నాచురల్ ఫార్మింగ్ పద్ధతులను నేర్పిస్తూ మా విజయానికి గెలుపు బాటలు వేసిన నాగమల్లి ఓబులేష్, జై కిసాన్ ఫౌండేషన్ బృందానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జై కిసాన్ ఫౌండేషన్ బృందం రమేష్, సురేంద్ర పాల్గొన్నారు..

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే రూ.50 వేలు ఆర్థికసాయం

విశాలాంధ్ర-గుంతకల్లు: ప్రజా సమస్యలే ధ్యేయంగా ప్రజల కష్టాలను తెలుసుకుంటూ నియోజకవర్గంలో ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. శనివారం మండలంలోని కొంగనపల్లి గ్రామంలో వెంకటేశులు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.అయితే వారి కుటుంబ సమస్యలను తెలుసుకుని నేరుగా ఆయన మృతుడి కుటుంబానికి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఇలా ప్రతిరోజు మానవత్వాన్ని చాటుకుంటూ ప్రజల సమస్యలు తెలుసుకుని తన వంతు సహాయం చేస్తున్నాడని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అత్యవసర అనారోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉచితంగా రెండు అంబులెన్స్ లు ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చాడు. తన సొంత ఖర్చులతో 365 రోజులుగా 5 రూపాయలు బోజనం వైవిఆర్ క్యాంటీన్ ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చాడు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా రోగులకు భోజనం అందిస్తున్నాడు. వీటన్నిటిపై ప్రజల మన్ననలు పొందుతూ సేవా కార్యక్రమాలు గణనీయంగా చేస్తున్నాడని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శివరాం రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ చేపట్టిన రిలే దీక్షలు 4వ రోజు చేరాయి. ఈ దీక్షలకు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, పట్టణ కార్యదర్శి గోపినాథ్,సీపీఐ మండల కార్యదర్శి రాము,ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య, రాయలసీమ ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ ప్రజా సేవా సంఘం నాయకులు ఆలం బాషా, మహేంద్ర నాయకులు కార్యకర్తలు శిబిరం దగ్గరికి వచ్చి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వీరభద్రస్వామి మాట్లాడుతూ.. న్యాయమైన సమస్యలు పరిష్కరించి ప్రజలకు మేలు చేయండి అని కోరారు. సిపిఎం పార్టీ వారు దీక్షలు చేపట్టి 4వ రోజులు అవుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మరుగైన వైద్యం లేక ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు చేసి అప్పుల పాలు అవుతున్న పేదలని మధ్యతరగతి వారిని ఆదుకోండి అని అడుగుతా ఉంటే ఎందుకు ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని నాయకులు అధికారులను ప్రజా ప్రతినిధులను ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ ఉన్న ప్రైవేట్ ఆస్పత్రిలో పేదలకు ఆరోగ్యశ్రీ కింద వైద్యమందడం లేదు అటువంటిప్పుడు ప్రైవేట్ హాస్పిటల్ కు ఆరోగ్యశ్రీ ఎందుకని ప్రశ్నించారు వెంటనే ప్రభుత్వ హాస్పిటల్లో ఆపరేషన్ థియేటర్ ను ప్రారంభించి శాస్త్ర చికిత్సలు చేపట్టి పేదలను ఆదుకోవాలన్నారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ దీక్ష లో ఐద్వా మహిళా సంఘం పట్టణ కార్యదర్శి బి.రంగమ్మ , లక్ష్మీబాయి,కుమ్మరి ,లక్ష్మీదేవి ,లలిత ఆదిలక్ష్మి ,రేణుక, కీర్తి ,ఉష రాణి కుర్చున్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు,దాసరి శ్రీనివాసులు,రాము నాయక్ ,మారుతి ప్రసాద్ ,ఏఐఎస్ఎస్ నియోజికవర్గం కార్యదర్శి వెంకట్ ,ఏఐఎస్ ఎఫ్ నియోజికవర్గం ఆర్గనేజింగ్ కార్యదర్శి వినోద్ ,ఏఐవైఎఫ్ నాయకులు వంశికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా ఒకరు మృతి ఐదుగురికి గాయాలు

విశాలాంధ్ర-ఉరవకొండ: కూలీలను తీసుకెళుతున్న ఆటో బోల్తాపడడంతో ఒకరు మృతి చెందగా మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం పిసి ప్యాపిలి గ్రామానికి చెందిన దాదాపు 16 మంది కూలీలు శనివారం ఉదయం ఆటోలో విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో మిర్చి తొలగించడానికి వెళ్తుండగా ఉరవకొండ సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో ఆటోలో ప్రయాణిస్తున్న గంగన్న మృతి చెందగా మల్లమ్మ, సుంకమ్మ పె న్నక్క,అంజనమ్మ, కుమారి అనే మహిళ కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. వీరందరినీ హుటాహుటిన ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేశారు. పరిస్థితి విషమంగా ఉండడంతో నలుగురిని కూడా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ప్రమాద సంఘటనపై ఉరవకొండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

9 నుంచి జీ తెలుగు సూపర్ క్వీన్ 2 ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-బ్యూరోఅనంతపురం: జీవితంలో విజేతలై నిలిచి ప్రేక్షకుల మనసులలో తమకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్న పదిమంది నటీమణులతో ప్రముఖ టెలివిజన్ ఛానల్ జీ తెలుగు 'సూపర్ క్వీన్' అనే రియాలిటీ షోను ప్రారంభించింది. తెలుగు రాష్ట్రాల ప్రేక్షకుల అపూర్వ ఆదరణతో విజయవంతమైన ఈ రియాలిటీ షో రెండో సీజన్ మరోసారి ఈనెల తొమ్మిదో తేదీన ప్రారంభిస్తూ ప్రేక్షకుల ముందుకు రాబోతోందని ఆ ఛానల్ ప్రాంతీయ ప్రతినిధి తెలిపారు. ప్రేక్షకులకు వినోదం పంచుతూనే టైటిల్ కోసం పదిమంది మహిళామణుల మధ్య జరిగే పోరాటమే సూపర్ క్వీన్ 2. అని, ఏప్రిల్ 09న మధ్యాహ్నం 12 గంటలకు ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం కానుందన్నారు. సూపర్ క్వీన్ 2, ఏప్రిల్ 16 నుంచి ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు, జీ తెలుగులో చానల్లో ప్రసారం కానందని చెప్పారు.ఈ సీజన్లో విద్యుల్లేఖ రామన్, లిఖిత మూర్తి, మౌనిక యాదవ్, ఎస్తర్, ప్రియాంక, సుస్మిత, పవిత్ర, ప్రశాంతి, సుహాసిని వంటి బుల్లితెర నటీమణులతోపాటు తన డ్యాన్స్తో అభిమానులను సంపాదించుకున్న కండక్టర్ ఝాన్సీ కిరీటం కోసం పోటీ పడనున్నారని వివరించారు.

మృతుడిక కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గంగన్న(60)కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సాయం కింద ఒక లక్ష రూపాయలు ఇచ్చి, 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ఉరవకొండ సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి పేర్కొన్నారు. శనివారం వజ్రకరూరు మండల పరిధిలోని ప్యాపిలి గ్రామానికి చెందిన 16 మంది రైతు కూలీలు పొట్టకూటికోసం విడపనకల్లు మండల పరిధిలోని పాల్తూరు గ్రామంలో మిర్చి పంట తొలగించడానికి ఆటోలలో ప్రయాణించారు.ఈ క్రమంలో ఆటో అదుపుతప్పి బోల్తో పడడంతో గంగన్న అనే వ్యక్తి మృతి చెందడంతో పాటు అతని భార్య మల్లమ్మతో పాటు మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన తెలుసుకున్న సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్,పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి,మండల నాయకులు శ్రీనివాసులు ఉరవకొండ ప్రభుత్వాసుపత్రి వద్దకు చేరుకొని మృతి చెందిన గంగన్న కుటుంబ సభ్యులను,క్షతగాత్రులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో కూలీలకు పనులు కల్పించడంలో నిర్లక్ష్యమే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణమన్నారు.వారి సొంత గ్రామాలలో కూలీ పనులు లేక వారి కుటుంబాలను పోషించడానికి ఏమి చేయాలో దిక్కుతోచక ఆటోలలో ప్రయాణం ప్రమాదమని తెలిసిన ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని ఇతర గ్రామాలకు కూలి పనుల కోసం వెళ్లాల్సిన పరిస్థితులు జిల్లా వ్యాప్తంగా నెలకొన్నాయన్నారు.జిల్లా వ్యాప్తంగా కూలీలు వెళుతున్న ఆటోలు,ట్రాక్టర్లు ప్రమాదాలకు గురవుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రమాదంలో మృతి చెందిన గంగన్న కుటుంబంతోపాటు క్షతగాత్రులు అందరిని ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు టీడీపీకి లేదు...

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గములో జరిగిన అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు తెలుగుదేశం పార్టీకి లేదని ఎం.యల్.సి వై. శివరామరెడ్డి అన్నారు. శనివారం ఉరవకొండ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ. నాలుగు సార్లు శాసనసభ్యునిగా గెలుపొందిన పయ్యావుల కేశవ్ వల్ల ఉరవకొండ నియోజకవర్గానికి ఒరిగింది ఏమిలేదని ఎద్దేవా చేశారు. నారాలోకేష్ ఉరవకొండ నియోజకవర్గంలో పర్యటించినప్పుడు ఆయన చేసిన వ్యాఖ్యలను ఎం.యల్.సి తీవ్రంగా తప్పు పట్టారు. అవగాహన లేని నారాలోకేష్ ద్వారా పయ్యావుల కేశవ్ అబద్దాలను చెప్పించారన్నారు. ఉరవకొండలో అభివృద్ధి తామే తమ ప్రభుత్వ హయాములో చేశామంటూ చెప్పుకు రావడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు హంద్రీనీవా ద్వారా ఈ ప్రాంతానికి నీళ్లు తీసుకురావడానికి దివంగత నేత వై. యస్. రాజశేఖర్ రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. రాయలసీమ జిల్లాలకు సాగునీరు అందించడానికి వేలాదికోట్ల రూపాయలను ఖర్చు చేసిన మహానుభావుడు వైయస్సార్ అన్నారు. 86 కోట్ల రూపాయలతో పి ఏ. బి. ఆర్. డ్యామ్ నుండి ఉరవకొండ నియోజకవర్గానికి త్రాగునీటి అందించడం జరిగింది అన్నారు. ఉరవకొండలో నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి 2012 వ సంవత్సరంలో తాను ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరు చేయించానని ఎమ్మెల్సీ తెలిపారు. దీనిని కూడా కేశవ్ తానే మంజూరు చేయించినట్టు అబద్ధాలు చెప్పడం శోచనీయమన్నారు ఉరవకొండ నియోజక వర్గములోని పలు మండలాల్లో కార్యాలయాలు, గురుకుల పాఠశాలలు, పాలిటెక్నీక్ కళాశాల, బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐ.టి .ఐ కళాశాల, పాఠశాలలకు సొంత భవనాలు, అదనపు తరగతి గదులు, మరియు ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు తాను స్వయంగా ప్రతిపాదనలు సిద్ధము చేసి మంజూరు చేయించినవి అని కావాలంటే ఎక్కడైనా ఈ విషయములో బహిరంగ చర్చకు సిద్ధమని ఆయన సవాలు విసిరారు. ప్రస్తుతము కూడా దాదాపు 69 కోట్ల రూపాయలతో నియోజక వర్గములో తాగునీటి ఎద్దడి నివారించడానికి నిధులు మంజూరు చేయించామని, నియోజకవర్గములో దాదాపు 44 అంగనవాడికేంద్రాలకు సొంతభవనాలు మంజూరు చేయించానని తెలిపారు. నారాలోకేష్, పయ్యావుల కేశవ్ ఇరువురు కలిసి గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్కులు, నాడు-నేడు నియోజక వర్గములో పాఠశాలల, అంగనవాడి కేంద్రాల వద్ద ప్రతి పేదవాడి ఇంటివద్దకే వెళ్లి రేషన్ అందిస్తున్న వాహనాల వద్ద నిలబడి సేల్ఫీలు తీసుకోవాలన్నారు. మాజీ డి.సి.ఎం.యస్. చైర్మన్ సోమర జయచంద్ర నాయుడు, విడపనకల్ మాజీ ఎంపీపీ రమణా రెడ్డి, ఉరవకొండ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణ యాదవ్, కొనకొండ్ల సర్పంచి ఇందిరమ్మ, గంజికుంట సర్పంచ్ జయేంద్ర రెడ్డి, జరుట్ల రాంపురం సర్పంచ్ తిరుపాల్ యాదవ్, రేణుమాకులపల్లి సర్పంచ్ రామాంజినేయులు, తాట్రకల్లు సర్పంచ్ కిష్టప్ప, షేక్షాన్పల్లి సర్పంచ్ లింగన్న, మాజీ ఎంపీటీసీ దేవేంద్ర, వై.యస్.ఆర్.సి.పి నాయకులు తిప్పారెడ్డి , ఆకుకూర నాగరాజు, చంద్రమోహన్ రెడ్డి, దిద్దెకుంట సూరి, కొనకొండ్ల లాలెప్ప, పాల్తూరు మహాలింగ, డోనేకల్ సురేష్, మాలాపురం కేశన్న, పందికుంట ఎర్రిస్వామి, చాబాల గురు, వజ్రకరూరు ఏసన్న, ఉండబండ భాస్కర్ మొదలగు వారు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన పాత్రికేయులు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని కొండ వీధికి చెందిన మాబు పీరా గత కొంతకాలంగా కిడ్నీ క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతుండడంతో విషయం తెలుసుకున్న కొంతమంది దాతలు ఆర్థిక సాయం అందిస్తున్న విషయము తెలిసిందే , కాగా శనివారం తాడిపత్రి పట్టణానికి చెందిన అక్షర విలేఖరి అబ్దుల్ రూ .5000 , మండల కేంద్రానికి చెందిన విశాలాంధ్ర విలేఖరి ఫరూక్ రూ.1000 మాబు పీర కు ఆర్థిక సాయం అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విలేఖరి శివప్రసాద్ , అక్షర విలేఖరి డిపి హుస్సేన్ భాష , సూర్య వెలుగు విలేఖరి ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మా బు పీరా కుటుంబ సభ్యులు పత్రికా విలేకరులకు ధన్యవాదాలు తెలిపారు .ఎవరైనా దాతలు ఉంటే తమకు ఆర్థిక సాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరారు .

మంచి నీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని రామచంద్ర లాడ్జ్ సమీపంలో ఉన్న

కాలనీ నందు శనివారం మంచినీటి సమస్య పరిష్కారం కోసం మంచి నీటి ట్యాంకులను ఫయాజ్ భాషా సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఫయాజ్ భాష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనిలో మున్సిపాలిటీ నీళ్లు రానప్పుడు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ దృష్టికి తెచ్చారు. దీంతో తమ సొంత నిధులతో ఆ కాలనీలో బోరు వేయించి, మోటర్ బిగించి, రెండు కాలనీలలో రెండు మంచినీటి ట్యాంకులు ఏర్పాటు చేశామ న్నారు. ఇంకా ఏమైనా కాలనీలో సమస్యలున్న తమ దృష్టికి తెచ్చిన ఉడత భక్తిగా కాలనీ సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ తమ కాలనీలో నీటి సమస్య పరిష్కరించి నందుకు ఫయాజ్ భాషాకి ఎప్పటికీ రుణపడి ఉంటామని ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు చవ్వా రాజశేఖర్ రెడ్డి, ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి, భాష, రియాజ్, షబ్బీర్ చిట్టి తదితరులు పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్'

విశాలాంధ్ర-ఉరవకొండ: 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని శనివారం ఉరవకొండ పట్టణంలోని ఒకటవ సచివాలయం పరిధిలోని తలారి వీధిలో ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వన్నప్ప ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విడపనకల్లు మాజీ జెడ్పిటిసి సభ్యులు తిప్పయ్య, ఉరవకొండ వైసిపి పార్టీ పట్టణ కన్వీనర్ ఓబులేసు, ముందాస్ ఓబులేసు పాల్గొన్నారు. సందర్భంగా వీరు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన స్టిక్కర్లు మరియు కిట్లను పంపిణీ చేశారు. జగనన్నే మా భవిష్యత్' అనే నినాదంతో ప్రజలతో మమేకం అవ్వడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మరియు గృహ సారథులు సచివాలయ కన్వీనర్లు శర్మాస్, అనిల్ వన్నూరు స్వామి, లోకేశ్వరి, వాణి సంధ్య, భారతి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయడానికి.మా నమ్మకం నువ్వే జగన్' అనే కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి వై పార్టీ నాయకులు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం ఐదవ సచివాలయ పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ముద్రించిన ప్రచార కరపత్రాలను స్టిక్కర్లను వారు పంపిణీ చేశారు. గత ప్రభుత్వాలకు- జగన్ ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనించాలని వారు కోరారు. ప్రజలందరూ కూడా జగన్ ను మరోసారి ఆశీర్వదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వసికేరి మల్లికార్జున , సచివాలయ కన్వీనర్లు జోగి విజయ్, నిర్మల, వైసిపి పార్టీ నాయకులు జోగి వెంకటేశులు, హనుమంతు, మంజుల, రామిరెడ్డి, సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండల పరిధిలోని గడేకల్ మరియు ఎస్.తిమ్మాపురం గ్రామంలోని శనివారం ఎంపీపీ కరణం పుష్పావతి భీమ్ రెడ్డి, సర్పంచ్ సుశీల మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రభుత్వం పట్ల సంతృప్తికరంగా ఉన్నారా లేదా అని ప్రతి గడప గడపకు వెళ్లి అడిగి తెలుసుకొని, సంతృప్తికరంగా ఉంటేనే మన జగనన్న పంపించిన మా నమ్మకం నువ్వే జగన్- జగనన్నే మన భవిష్యత్ స్టిక్కర్లను మీ ఇంటికి, మీ మొబైల్ కి అంటిస్తామని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి, సర్పంచ్ సుశీల, ఎంపీటీసీ ఓబులేష్, విడపనకలు వైకాపా నాయకుడు కరణం భీమిరెడ్డి, గ్రామ సచివాలయం కన్వీనర్లు తలారి రంగమ్మ, ఉమాశంకర్, జ్యోతి, ప్రసాద్, ప్రతాప్, రాము, వైకాపా నాయకులు హంపయ్య, ఎర్రన్న, చిన్న తిమ్మన్న, జయరాముడు, గౌస్, గృహ సారథులు, వాలంటీర్లు, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 09, ఏప్రిల్ 2023

మాట తప్పడం మడమ తిప్పడంలో జగన్‌కు సాటి లేరు

విశాలాంధ్ర-పెనుకొండ: నగర పంచాయతీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ సవితమ్మ కార్యాలయం నందు శనివారం పాత్రికేయుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పడంలోనూ మడమ తిప్పడంలోనూ అతనికి సాటి ఎవరూ లేరని ఎన్నికల మునుపు ఇచ్చిన హామీలు గురించి జగన్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఆయన పరిపాలనపై చేస్తున్న పనులపై ఆమె ఇరుచుకుపడ్డారు. నాలుగేళ్లలో జగన్ రెడ్డి మద్యం దోపిడీ 41 వేల కోట్లకు చేరిందని, గత ఎన్నికల ముందు సంపూర్ణ మద్యపానం అన్న జగన్ రెడ్డి నేడు అక్రమ సంపాదన కోసం మాట తప్పి మడమ తిప్పడం బినామీలతో నాసిరకం మద్యం తయారు చేయించి ప్రజల ధన మన ప్రాణాలను బలి తీసుకుంటున్నాడన్నారు. ఆమెతోపాటుగా మాధవ నాయుడు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, సూర్యనారాయణ, ప్రసాద్, ఆంజనేయులు నరసింహులు, నంజప్ప, త్రివేంద్ర నాయుడు మారుతి, సుబ్రహ్మణ్యం,వాసుదేవరెడ్డి ,మంజు, పాల్గొన్నారు.

మూడో రోజు సజావుగా టెన్త్ పరీక్షలు

14 మంది విద్యార్థులు గైర్హాజరు

విశాలాంధ్ర-గోరంట్ల: పది పబ్లిక్ పరీక్షలలో భాగంగా శనివారం మండలంలో 1130 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా, 1116 మంది విద్యార్థులు హాజరయ్యారు. 14 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు మండల విద్యాధికారి గోపాల్ నాయక్ తెలిపారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల, న్యూ మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో పది పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేశారు. మూడో రోజు ఇంగ్లీష్ పేపర్ పరీక్షలు నిర్వహించగా సజావుగా జరిగాయి, పరీక్ష కేంద్రాలను తహసిల్దార్ రంగనాయకులు తదితరులు తనిఖీలు నిర్వహించారు. ఏ సెంటర్లో అయినా కాపీయింగ్ కు పాల్పడితే ఇన్విజిలేటర్ల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సీఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించారు.

డిమాండ్లు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జిల్లా అధ్యక్షులు నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ ఉద్యమ పిలుపులో ఒక భాగంగా ధర్మవరం ఆర్టీసీ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యోగులు డిమాండ్ల ప్లే కార్డ్స్ పట్టుకొని బస్టాండ్ ముఖ్య కూడలి నందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగిరి తాసిల్దార్ నారాయ ణస్వామి విచ్చేసి పలు సమస్యలపై ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వ్యాధిని విఆర్ఓ రాఘవరెడ్డి, కనగానపల్లి విఆర్ఓ మురళి, శ్రీరాములు, పెద్దక్క ఏడీసీలు. టీఎస్. మూర్తి ,మల్లికార్జున, సిస్టం సూపర్వైజర్ సుధాకర్, నర్సింహులు, ఆదినారాయణ, డిపో కార్యదర్శి ముస్తఫా, గ్యారేజ్ మల్లికార్జున తో పాటు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీతో ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు నాగరాజు మరియు వారి మిత్రులు శనివారం అనంతపురంలోని పెనుకొండ వాసి ఎమ్మెల్సీ మంగమ్మను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి స్వీట్లు అందజేశారు. శాలువాతో సన్మానించారు. ఇటీవల బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడిగా ఎన్నికైన నాగరాజు, ఇతర సభ్యులను ఎమ్మెల్సీ మంగమ్మ అభినందించారు. ఇద్దరము ఒకే గ్రామానికి చెందిన వారమనీ చాలా ఆప్యాయంగా పలకరించారు. న్యాయవాదుల సంఘంఎన్నికలలో విజయం సాధించడం సంతోషకరమని ఆమె తెలిపారు. వీరు అనంతరం పెనుకొండ కోర్టు నందు నెలకొన్న సమస్యలపై నాగరాజు ఎమ్మెల్సీ దృష్టికి సమస్యలను తీసుకెళ్లారు. కోర్టు ప్రాంగణంలో ఇప్పుడు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు మరియు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మరియు సబ్ కోర్టు నడుస్తున్నందున కోర్టుకు కోర్టు సిబ్బందికి కానీ న్యాయవాదులకు కానీ సరైన వసతులు లేవని, నూతన భవనాలు నిర్మించాలని, అలాగే కోర్టు ప్రాంగణంలో నెలకొన్న సమస్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, లైబ్రరీ సెక్రెటరీ విక్రాంత్ నాయక్, న్యాయవాదులు శివశర్మ, నాగిరెడ్డి , బాలాజీ, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి కిరణ్ కుమార్ రెడ్డికి లేదు

విశాలాంధ్ర-పుట్టపర్తి : వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కి విమర్శించే స్థాయి లేదని ఏఐసీసీ సభ్యుడు కోటా సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం ఆయన పుట్టపర్తిలో విలేకరులతో మాట్లాడుతూ కిరణ్ కుమార్ రెడ్డికి రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అనే సంగతి తెలుసుకోవాలన్నారు. ఈరోజు బిజెపి పార్టీలోకి పోయి కాంగ్రెస్ లో ఏకపక్ష నిర్ణయాలతో ఒంటెద్దు పోకడలో పోతుందని విమర్శించడం తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లు ఉందన్నారు. నీకు ఎలాగూ బుద్ధి లేదు బిజెపి వారి కైనా సిగ్గు ఉండొద్దా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు కాంగ్రెస్ లో ఎందరో సీనియర్లు ఉన్నప్పటికీ ఏ అర్హత ఉందని నీకు సీఎం పదవి వచ్చిందో చెప్పాలన్నారు. నీ పదవీకాలంలో ముగిసిన వెంటనే సమైక్యాంధ్ర అనే పార్టీ పెట్టి చెప్పు గుర్తుతో పోటీ చేసిన నీకు ఒక్క సీటు కూడా దక్కలేదన్నారు. రాజకీయ భిక్ష పెట్టిన పార్టీ విమర్శించడం పద్ధతి కాద`న్నారు. సముద్రం లాంటి పార్టీలో నీలాంటి వాళ్లు పోయినంత మాత్రాన నష్టమేమీ లేదన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టండి

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-పుట్టపర్తి: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతి విధానాలను ఎండగట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ అన్నారు. శనివారం గణేష్ కూడలిలోని సిపిఐ కార్యాలయంలో ఏపీ రైతు సంఘం జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేమయ్య యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల, ప్రజల పట్ల అనేక ఇబ్బందులకు గురిచేస్తోందని, నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ ,డీజిల్ పెట్రోల్ ధరలను ,గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి దేశ ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. అంబానీ ,అదాని ఆస్తులు పెంచడం కోసం దేశంలో ప్రజల పైన అనేక పన్నులను విధిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెత్త పన్ను విధించి చెత్త ప్రభుత్వం అని నిరూపించుకుందన్నారు.రాజ్యాంగపరంగా 44 చట్టాలను కేవలం నాలుగు కార్మిక చట్టాలుగా కుదించి కార్మికుల పట్ల కక్ష సాధింపుగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వ ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రవేట్ పరం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతోందన్నారు.సిపిఐ ,సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఈనెల 14వ నుంచి 30 వతేదీ వరకు పాదయాత్రలు నిర్వహిస్తూ ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ పాదయాత్రకు పెద్ద ఎత్తున ప్రజలు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటమయ్య మాట్లాడుతూ జిల్లాలో హంద్రీనీవా కాలువ మరమ్మత్ పనులను చేపట్టాలని, ప్రాజెక్టులకు నీరు నింపడంతో పాటు పిల్ల కాలువలు ఏర్పాటు చేసి రైతుల భూములకు సాగునీరు అందించాలన్నారు. రాయలసీమలో రైతులను కరువు బారి నుండి కాపాడాలని ప్రతి ఎకరంకు నీరు అందే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు.కేంద్ర ప్రభుత్వం

కర్ణాటకలోని ఉప్పర భద్ర డ్యాం ఎత్తును పెంచడానికి 5300 కోట్లు కేటాయించి ఆంధ్ర రాష్ట్రానికి తీవ్ర నష్టాన్ని కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఏపీ రైతు సంఘం అధ్యక్షులు హనుమంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి జే వి రమణ ఉపాధ్యక్షులు చలపతి ,సహాయ కార్యదర్శి గోవింద్ రెడ్డి, నాయకులు సూర్యనారాయణ రెడ్డి,మధు ,ఇక్బాల్, చౌడప్ప, గోవిందు ,ఈశ్వరయ్య , అంకె నాగేష్ ,సోము ,మారుతి, రవీంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కదిరి: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో తలపెట్టిన పాద యాత్రను జయ ప్రదం చేయాలనీ సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్, సీపీఎం నాయకులు నరసింహులు పిలుపునిచ్చారు. శనివారం సీపీఐ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వేమయ్య యాదవ్ మాట్లాడుతూ ఈనెల 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సిపిఐ సిపిఎం పార్టీలు కలసి జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి పార్టీ గత ఎనిమిది సంవత్సరాల నుండి బరి తెగించి పాలన సాగిస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ నెల 14నుండి 29వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. సీపీఐ తాలూకా కార్యదర్శి కదిరప్ప,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్,రైతు సంఘం నాయకులు హనుమంత రెడ్డి, మధు, ఏఐటీయూసీ నాయకులు మధు నాయక్,మధు, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజర్ నరసింహులు, అబ్దుల్, సిపిఐ పట్టణ కార్యదర్శి లియాకత్, సిపిఐ మండల సమితి నాయకులు ఈశ్వరయ్య, రెడ్డప్ప, శ్రీరాములు నాయుడు, మహిళా సంఘ నాయకురాలు జ్యోతి,ఎల్వి రమణ, ప్రజానాట్యమండలి నాయకులు భాస్కర, జగన్మోహన్, బాబ్జాన్, శీనా తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా రసూల్ సాహెబ్

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రాష్ట్ర దూదేకుల ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఓ. రసూల్ సాహెబ్ శనివారం రోజున పులివెందులలో జరిగిన దూదేకుల సంక్షేమ సంఘం అద్వర్యం జరిగిన కార్యక్రమం లో సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణం 28 వ వార్డుకు చెందిన సరితాల భాష దుదేకుల, ముస్లిం మైనార్టీ (నూర్ భాష)సంక్షేమ సంఘంజిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేయడం జరిగిందని శనివారం రోజున సరితాల భాష తెలిపారు.ఈ సందర్భంగా సరితాల భాష గారు మాట్లాడుతూ... నన్ను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న నా దూదేకుల, ముస్లిం మైనార్టీ, సంక్షేమ సంఘం కుటుంబ సభ్యులకు, రాష్ట్ర(నూర్ భాష) దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రసూల్ సాహెబ్ బాలముని నా హృదయ పూర్వక కృతజ్ఞతలు. త్వరలోనే శ్రీ సత్య సాయి జిల్లా మొత్తం పార్యటించి నియోజకవర్గ కమిటీలు, మండల కమిటీలు ఏర్పాటు చేసి దూదేకుల అభ్యున్నత కోసం కృషి చేస్తానని తెలిపారు.

పకడ్బందీగా 'పది' పరీక్షలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: పదవ తరగతి పరీక్షలు మూడవరోజు సత్యసాయి జిల్లావ్యాప్తంగా 125 సెంటర్లలో పకడ్బందీగా నిర్వహించినట్టు డిఈ ఓ మీనాక్షి తెలిపారు. శనివారం ఇంగ్లీష్ పరీక్ష నిర్వహించడం జరిగిందని, జిల్లావ్యాప్తంగా 22,251 మందికి గాను 22వేల 46 మంది పరీక్షలకు విద్యార్థులు హాజరయ్యారన్నారు. 205 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారన్నారు. పరీక్ష కేంద్రాలలో సెట్టింగ్స్ వాడు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు వీరి ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాలు తనిఖీలు నిర్వహించారు.

పరీక్షా కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు సక్రమంగా ఉండేటట్లు సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ బసంత్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం శనివారం పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను వారు పరిశీలించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ జడ్పీ హైస్కూల్లో జరుగుతున్న ఇంగ్లీష్ పబ్లిక్ పరీక్షలను కలెక్టర్ తనిఖీ చేశారు. తదుపరి ఇంగ్లీష్ కృష్ణ పత్రం ఎలా ఉంది? ప్రశ్నలకు జవాబులు ఎలా రాస్తున్నారు? అంటూ పలువురు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం డివిజన్లో 62 పరీక్ష కేంద్రాలలో 10,441 మంది విద్యార్థులకు గారు 10,354 మంది పరీక్షలు రాయడం జరిగిందన్నారు. వీరి వెంట ఇన్చార్జి డిఈఓ మీనాక్షి దేవి కూడా ఉన్నారు.

హాస్టల్ మూసివేత !

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని టేకులోడు గురుకుల పాఠశాలలో విద్యార్థినీలు తీవ్ర రోగాలతో విలువిలలాడుతూ ఉండడంతో హాస్టల్ లను మూసివేసే యోచనలో సిబ్బంది ఉన్నట్లు తెలుస్తుంది. విష జ్వరాలు, దగ్గు, జలుబు, తీవ్ర రూపం దాల్చడంతో ఏకముగా9 రోజులు పాఠశాలకు సెలవు ప్రకటించిన ఇన్చార్జి ప్రిన్సిపల్ రమణారెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది రోజుల క్రితం మహిత, 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని తీవ్ర రోగానికి గురై మృత్యుపాలైన విషయం తెలిసిందే. ఆ విషయాన్ని గుర్తు పెట్టుకొని, విద్యార్థినీలు ఆందోళన చెందకుండా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు పై అధికారుల ఆదేశాల మేరకు సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. అయితే పాఠశాలలో మరింత జాగ్రత్తలు పాటించి నప్పటికీ రోగాలు తగ్గుముఖం పట్టకపోవడంతో విద్యార్థినీలు ఆరోగ్యం మెరుగుపడేందుకు సంబంధిత అధికారులు ఈ నిర్ణయం ఇచ్చారన్నారు. ఇటీవల ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబు పాఠశాలకు విచ్చేసి మహిళ మృతి పట్ల విచారించి 9మంది సిబ్బందిపై వేటు వేసినట్లు సమాచారం. మిగిలిన పదవ తరగతి విద్యార్థినిలకు76 మందికి ప్రభుత్వ డాక్టర్ రామకృష్ణ పరీక్షలు అనంతరం, వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కవిత, విద్యార్థినీలు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ప్రియాంక నగర్ లోని నయారా పెట్రోల్ బంక్ వెనుక వైపున శనివారం పెద్ద ఎత్తున అక్రమంగా తరలిస్తున్న 140 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని, సంబంధిత వాహనము, మూడు ఆటోలు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ అధికారి సీఐ సాయి ప్రసాద్ పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించగా రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ బియ్యాన్ని తరలిస్తే కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని వారు తెలిపారు. రెవెన్యూ అధికారులు, ఏఈ రవీంద్ర, ఆర్ఐ రమాదేవి పాల్గొన్నారు.

పెనుకొండలో ఎన్టీఆర్ అన్నక్యాంటీన్

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న సవితమ్మ కార్యాలయం నందు 5 రూపాయలకే 48 వరోజు ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ వద్ద భోజనం ఏర్పాటు చేసిన తెలుగు దేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ. ఎంతోమందికి బడుగు, బలహీన వర్గాల, పేద ప్రజలకు కడుపు నింపాలని ఉద్దేశంతో ఆనాడు ఎన్టీ రామారావు తలపెట్టిన సంక్షేమ కార్యక్రమాన్ని మా వంతు కొనసాగిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ యాదవ్, ప్రసాద్, త్రివేంద్ర, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

హాకీ టోర్నమెంట్ జట్టు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: జిల్లా సీనియర్ పురుషుల హాకీ జట్టు ఎంపికలు పట్టణంలోని గవర్నమెంట్ హై స్కూల్ గ్రౌండ్ నందు ఈనెల 10 వతేదీ సోమవారం ఉదయము 7 గంటలకు జరుగు నని ఆంధ్రప్రదేశ్ హాకీ ఉపాధ్యక్షులు, శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి సూర్యప్రకాష్ తెలిపారు. అనంతరం వారు శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడ ఎంపికయ్యే జట్టు ఈనెల 21వతేదీ నుండి 24 వ తేదీ వరకు హాకీ ఆంధ్రప్రదేశ్,హాకీ సత్యసాయి జిల్లా ఆధ్వర్యంలో ధర్మవరంలో నిర్వహిస్తున్న సీనియర్ స్టేట్ చాంపియన్ షిప్ నందు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ సెలెక్షన్స్ హాజరయ్యే క్రీడాకారులు 01-01-1994 తరువాత జన్మించిన వారు అర్హులు అని తెలిపారు. సెలెక్షన్స్ కు హాజరయ్యే క్రీడాకారులు10వ తరగతి మార్క్స్ కార్డ్, ఆధార్ కార్డు తప్పకుండాతీసుకురావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

వైసీపీ కార్యకర్త మృతికి ఎమ్మెల్యే నివాళి

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని దుద్దేబండ గ్రామం నందు శనివారం వైఎస్ఆర్సిపి కార్యకర్త బోయతిప్పన్న అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు మాలగుండ్ల శంకర్ నారాయణ వారి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యకర్త చనిపోవడం బాధాకరమని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే తో పాటుగా మండల అధ్యక్షులు గీత రామ్మోహన్ రెడ్డి, సర్పంచ్ గౌతమి శ్రీకాంత్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ చిత్ర మల్లికార్జున, రామకృష్ణ, ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

సదస్సుకు తరలిన రైతన్నలు

విశాలాంధ్ర-బత్తలపల్లి: రైతు సదస్సుకు ధర్మవరం నియోజకవర్గం నుండి భారీగా తరలి వెళ్లారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం కార్యక్రమంలో భాగంగా గార్లదిన్నె మండలం జంబులదిన్నె సమీపంలో రైతు సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ధర్మవరం నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి భారీగా తెదేపా నాయకులు రైతులు తరలి వెళ్లారు. నియోజవర్గం తెలుగు రైతు సంఘం అధ్యక్షుడు చల్లా శ్రీనివాసులు, తెదేపా మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, గోనుగుంట్ల అమర్, యర్రయ్యపల్లి సుబ్బరాయుడు, ముదిగుబ్బ రమేష్ బాబు, కేశవరెడ్డి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

సాగు బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-సికేపల్లి: మండల కేంద్రంలోని ఏటిగడ్డ ఆంజనేయస్వామి గుడి వద్ద శనివారం సాగు బండలాగుడు పోటీలను స్థానికులు నిర్వహించారు. ఈ పోటీలను ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తండ్రి అయిన ఆత్మ రామిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా విజేతలకు రూ.30,000, రెండవ బహుమతి విజేతకు రూ.20,000, మూడవ బహుమతి విజేతకు రూ.15,000, నాలుగో బహుమతి విజేతకు రూ.10,000 చొప్పున ఆత్మ రామిరెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు. మండల కన్వీనర్ న్యామద్దల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ అంజలి, జడ్పిటిసి మెట్టు గోవిందరెడ్డి, ఎస్టిడి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ పేదండి నరసింహారెడ్డి, హనుమంత రెడ్డి లతోపాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: నవరత్నాలు పథకాలు ద్వారా ప్రతిఇంట్లో సంక్షేమకాంతులు విరజిల్లుతున్నాయని వైకాపా మండల సీనియర్ నాయకులు కురుకూరు నిరంజన్ రెడ్డి తెలియజేశారు. శనివారం మండల పరిధిలోని పి.కొత్తపల్లి పంచాయితీలో జగనన్నే మా భవిష్యత్...మానమ్మకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిఇంటికి వెళ్ళిసంక్షేమ పథకాలును వివరించి నాడు-నేడు ప్రభుత్వాలకు మధ్య వ్యత్యాసాలను క్షుణ్ణంగా వివరించారు. సచివాలయకన్వీనర్ నాగభూషణ,, సోషల్ మీడియా కోకన్వీనర్ యుగంధర్ రెడ్డి, వాలంటీర్ నీరజ, మొహసీనా, గృహసారధులు పరిమిళ, సుధాకర్ రెడ్డి, రమాదేవి, సుగుణమ్మ, నాయకులు రామిరెడ్డి, నరసింహ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

పెనుకొండ: మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని శనివారం పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని జిఐసి కాలనీ 18 వ వార్డు మరియు మహదేవపల్లి,

పార్టీలకతీతంగా పథకాలు

17వ వార్డు వెంకటరెడ్డి పల్లి, 2వ వార్డు, సచివాలయ పరిధిలో గ్రామాలలో నగర పంచాయతీ చైర్మన్ ఉమర్ ఫరూఖ్ ఖాన్, వైస్ చైర్మన్ వైశాలి జయశంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ సునీల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన స్టిక్కర్లు మరియు కిట్లను పంపిణీ చేశారు. పట్టణ కన్వీనర్ నరసింహులు, అగ్రి చైర్మన్ కొండలరాయుడు, 17 వ వార్డు కౌన్సిలర్ రామాంజనేయులు, 18 వ వార్డు కౌన్సిలర్, 3 వార్డు పార్టీ ఇంచార్జ్ వెంకటేశులు, తిమ్మారెడ్డి, బోయ బాబు, శంకర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ రాము, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

గోరంట్ల: రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ ఇంటా ప్రతిఒక్కరి మదిలో మెదిలేలా విస్తృతంగా మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం నిర్వహించాలని పార్టీ అధిష్టానం ఆదేశాలు మేరకు...శాసనసభ్యులు మాలగుండ్ల శంకర నారాయణ ఆదేశాల మేరకు శనివారం గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని మూడవ వార్డులో గల కోదండ రామస్వామి దేవాలయం వీధి, రెడ్డి వారి వీధి తదితర ప్రాంతాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు కార్యకర్తల

ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు, వాస్తవాలు గ్రహించిన ప్రజలు స్వచ్ఛందంగా తమ ఫోన్ ద్వారా 8296082960 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి జగన్ మోహన్ రెడ్డి పరిపాలనకు మద్దతుపలుకుతున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ వారి అనుమతితో వారి ఇంటికి స్టిక్కర్ అతికించి భావితరాల భవిష్యత్తుకు భరోసా జగన్ 2024 మీ అందరి ఆశీస్సులు జగన్ మోహన్ రెడ్డికి ఉండాలని కోరారు, వైసీపి టౌన్ కన్వీనర్ ధనుంజయ రెడ్డి, గోరంట్ల మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ రాజారెడ్డి, గోరంట్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్, మాజీ పట్టణ అధ్యక్షులు మేదర శంకర, ఆసుపత్రి కమిటీ చైర్మన్ చింతా రామచంద్రారెడ్డి, సచివాలయ కన్వీనర్లు ముస్తఫా, లక్ష్మినారాయణ రెడ్డి, గిరిశేఖర్ రెడ్డి, వీరనారాయణరెడ్డి, సత్యనారాయణ, ఎంపీటీసీ సోమశేఖర్, గుడిసె నాగరాజు, గృహసారధులు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి పరికరాలు దాతలు అందజేత

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పలువురు దాతలు ఆసుపత్రిలో వాడే పరికరాలు మానవత్వంతో వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఆవరణలో హాస్పిటల్ చైర్మన్ చింతా రామచంద్రారెడ్డి, స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వినోద్ కుమార్, మెడికల్ స్టోర్ శివ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దాతలకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో దాతలు గ్రౌండ్ నెట్ ఆయిల్ ప్రముఖ వ్యాపారవేత్త, భారత పెట్రోలియం బంక్ ప్రొప్రైటర్ రాజేష్ దాదాపు 7వేల రూపాయలు విలువచేసే మాన్యువల్ బిపి ఆపరేటర్స్...అదేవిధంగా మెడికల్ స్టోర్ శ్రీనివాసులు ఒక గాడ్రెజ్ మంచం, యచ్ పి పెట్రోల్ బంక్ (శ్రీ సహస్ర ఫుల్స్ స్టేషన్) యజమాని శబరీష్ ఒక గాడ్రెజ్ మంచం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి ప్రజల సౌకర్యార్థం అందజేశారు. ఈ కార్యక్రమంలో వితరణ దాతలు మాట్లాడుతూ.... ఆస్పత్రికి దాతలు వితరణ చేసిన పరికరాలను డాక్టర్లు, వైద్య సిబ్బంది ఉపయోగించి న్నప్పుడే అప్పుడు దాతలకు సంతృప్తికరంగా ఉంటుందని, స్పందించే సహాయం అందించు అనే కార్యక్రమం ద్వారా ఇంకొంతమంది దాతలు ముందుకు రావడానికి ఆస్కారం ఉందని, అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే సేవలను ఏ ఏ వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు ఈ ఆస్పత్రిలో ఇక్కడ సేవలు అందిస్తారు? అనే వివరాల పట్టికను ఆస్పత్రి ముంగిట ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఆస్పత్రిలో ప్రజలకు అత్యవసరంగా ఉపయోగపడే పరికరాలు ఏవేవి లేవో వాటి వివరాలు తెలియజేయాలని, అలా తెలియజేసినప్పుడే దాతలు ఇంకొంతమంది ముందుకు వచ్చి సహాయపడానికి వీలుంటుందని స్థానిక డాక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.

టెండర్ల ఆహ్వానం

విశాలాంధ్ర-పుట్టపర్తి : సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్ లలో వ్యాపారం చేసుకునే అంగళ్లు, టీ బంకు తదితర వాటికి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఆర్టీసీ ప్రజా రవాణా శాఖ జిల్లా అధికారి మధుసూదన్ తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లావ్యాప్తంగా స్టాల్స్ నిర్వహణకు ఆన్ లైన్ ప్యాసింజర్, ఆన్ లైన్ రిజర్వేషన్ కౌంటర్ సిస్టం నిర్వహణకు పుట్టపర్తి, కదిరి, హిందూపురం నకు, అలాగే పుట్టపర్తి, గోరంట్ల బస్టాండ్ ల నందు మరుగుదొడ్ల నిర్వహణకు ప్రతినెల బాడుగ చెల్లించే పద్ధతిలో టెండర్లు ప్రక్రియ ఈనెల 19న జరగనుందన్నారు. టెండర్లు దరఖాస్తులు జిల్లాలోని అన్ని డిపో మేనేజర్ కార్యాలయాల్లో ఈనెల 18 వరకు విక్రయించడం జరుగుతుందన్నారు. తగిన మొత్తం చెల్లించి టెండర్లలో పాల్గొనవచ్చన్నారు. ఈ నెల 19న జిల్లా ప్రజా రవాణా కార్యాలయం పుట్టపర్తి నందు ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు టెండర్ బాక్స్ నందు మీ టెండర్ దరఖాస్తును సమర్పించాలని ఆ రోజు మూడు గంటలకు టెండర్ల దారుల సమక్షంలో టెండర్ బాక్స్ తెరవబడుతుందన్నారు. ఆసక్తిగలవారు ఇందులో పాల్గొనవచ్చునని మరిన్ని వివరాలకు ఆయా డిపో మేనేజర్లను సంప్రదించవచ్చున్నారు.

బాధితుడికి పరామర్శ

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గోవర్ధన్ యాదవ్ బైపాస్ సర్జరీ అనంతరం ఇంటిలో విశ్రాంతి తీసుకుంటూ ఉండగా ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ. ఆమెతోపాటుగా నాయకులు మాధవ నాయుడు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, మాజీ ఎంపీపీ నరసింహులు, సర్పంచ్ మంజు మరియు ఇతరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాంలో ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని పోతుకుంట రోడ్డు శ్రీ లక్ష్మీ పియల్స్ పెట్రోల్ బంక్ సమీపాన శనివారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో నిలబడి ఉన్న కియా బస్సును మామిళ్లపల్లి నుండి బెల్లం లోడుతో వస్తున్న బొలోరో వాహనం అనుకోకుండా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బొలోరో వాహనంలో ముగ్గురు వ్యక్తులు ఉండగా ఇందులో ఇద్దరికీ స్వల్ప గాయాలు అయ్యాయి. పెద్ద శబ్దం రావడంతో పెట్రోల్ బంకులో పనిచేస్తున్న నరేష్,చంద్ర, హరి లు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని, గాయాల పాలైన వారిని మానవత దుక్పదంతో ఆటో ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సంఘటనలో ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.

సిబ్బంది నిర్లక్ష్యం తోనే విగ్రహం చోరీ

విశాలాంధ్ర-హిందూపురం: పట్టణం లోని దాదాపు 700 సంవత్సరాలు చరిత్ర కలిగిన అనంత పద్మనాభ స్వామి ఆలయం లో శివునికి ఎదురుగా వున్న పురాతనమైన నంది విగ్రహన్ని ఈ ఓ నాగేంద్ర, రాత్రి కాపలాదారుని నిర్లక్ష్యం మూలంగా చోరీకి గురైందని ఛత్రపతి శివాజీ సేవా ట్రస్ట్ అధ్యక్షులు చలపతి ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. వారిద్దరిపై వెంటనే పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి చర్యలు తీసుకొని, చోరికి గురైన నంది విగ్రహాన్ని స్వాధీనం చేసుకొని మళ్ళీ పునఃప్రతిష్టపనా చేయాలని అయన పేర్కొన్నారు. దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నెల రోజుల నుండి మారమ్మత్తు నోచుకో కపోవడం కారణంగానే విగ్రహం చోరికి గురైందన్నారు.